ప్రజాశక్తి

సోమవారం 3 ఏప్రిల్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



వినుకొండ ప్రాంతంలో విరిగిపడిన చెట్టు

అకాల వర్షం.. బీభత్సం..

- కూలిన చెట్లు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు
- రాకపోకలు, విద్యుత్ సరఫరాకు అంతరాయం



గాలి ధాటికి దెబ్బతిన్న రేకుల షెడ్లు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలో ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి కురిసిన వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రంగా ఉండగా ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటుచేసుకుని మబ్బులు కమ్ముకున్నాయి. తొలుత జల్లులతో వర్షం ప్రారంభం కాగా కొద్దిసేపటికి ఈదురు గాలులు మొదలయ్యాయి. గాలి, వానతో ఉరుములు, మెరుపులుతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. వర్షం, గాలి ధాటికి వినుకొండ పట్టణంలోని ప్రధాన రహదారుల్లోని రేకుల షెడ్లు, ఫ్లెక్సీలు, హోర్డింగులు విరిగిపడ్డాయి. ఏనుగుపాలెం రోడ్డులోనీ కోటప్ప నగర్‌కు సమీపంలో భారీ చెట్లు విరిగి అడ్డుగా కూలిపోవడంతో కొద్దిసేపు వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. వినుకొండ పట్టణంలోని పలు

2లో

పంట కోసం ప్రాణం పణం

మిర్చిపై పట్టాలు కప్పుతుండగా పిడుగుపాటు - కళ్లంలోనే కౌలురైతు దుర్మరణం

ప్రజాశక్తి పెదకూరపాడు

పంటను కాపాడుకునే క్రమంలో పిడుగుపడి కౌలురైతు దుర్మరణం పాలైన ఘటన నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంతానికి చెందిన ఏనుగుల నరసింహారావు (45) వ్యవసాయంతోపాటు పశుపోషణా చేస్తుంటాడు. గేదె పాలను ఇంటింటికీ తిరిగి అమ్ముతుంటాడు. ఇదే సందర్భంలో మూడెకరాలను కౌలుకు తీసుకుని మిర్చి సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం 5 గంటలప్పుడు ఉన్నట్టుండి వర్షం వచ్చింది. కళ్లంలో మిర్చి ఆరబోసి ఉండడంతో దాన్ని కాపడుకోవడానికని రైతులంతా పొలాలకు పరుగెత్తారు. నరసింహారావు సైతం ఉరుకులు పరుగుల మీద గ్రామశివారు కన్నెగండ్ల డొంకవైపున్న తన పొలం వద్దకు వెళ్లాడు. వెళ్లేటప్పుడు తన పక్కపొలం వ్యక్తిని సాయంగా తీసుకెళ్లాడు. 10-15 నిముషాల్లో పట్టాలు కప్పడం పూర్తవడంతో నరసింహారావుతో పాటు వచ్చిన వ్యక్తి వెళ్లిపోయాడు. నరసింహారావు మాత్రం పట్టాల చివరి భాగంలో సరి చేస్తూ ఉన్నాడు. రెండు నిముషాల్లో ఇంటికి వెళ్తాడగా పిడుగుపడి నరసింహారావు అక్కడికక్కడే పట్టాలు కప్పిన మిర్చి కళ్లంపై కూటిపోయాడు. కొద్ది దూరంలో ఉన్న రైతులు ఇది గమనించి హుటాహుటిన అక్కడికి వచ్చి పరిశీలించగా నరసింహారావు అప్పటికే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూడేళ్ల నుండి మిర్చిలో వరుస నష్టాలు రావడం, ఈ ఏడాది దిగబడి కాస్తంత బాగుండడంతో తాము ఆనందంగా ఉన్నామని, ఇంతలోనే ఇంటి పెద్దను పిడుగు పొట్టన పెట్టుకుందని నరసింహారావు కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.



గుంటూరులో విలేకర్లతో మాట్లాడుతున్న పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ తదితరులు

బిజెపి విధానాలపై 14 నుండి ప్రచారోద్యమం

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం, సిపిఐ సంయుక్తగా దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 30 వరకూ ఉమ్మడి కార్యాచరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలో జరిగే కార్యక్రమాలను విజయ వంతం చేయాలని ఆయా పార్టీల గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్, జంగాల అజయ్‌కుమార్,

2లో



నరసరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్, మారుతివరప్రసాద్ తదితరులు



మాట్లాడుతున్న కేరళ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నీలకంఠన్ కరుణన్

ముగిసిన నాటకోత్సవాలు



గుంటూరులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఇఒ

8లో

విద్యార్థీ.. విజయీభవ!

- నేటి నుంచి టెన్త్ పరీక్షలు
- హాజరుకానున్న 27,714 మంది

6న లింగంగుంట్లకు సిఎం జగన్

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి విడదల రజిని

2లో

వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టిక్కెట్ సాధిస్తా

వైసిపి నేత చిట్టా విజయభాస్కర్‌రెడ్డి

4లో

కార్మికులకు సంక్షేమ పథకాలు

- కనీస వేతనం, వారంలో ఒక సెలవు తప్పనిసరి
- ఈ-శ్రమ పోర్టల్‌లో 17.97 లక్షల మంది నమోదు
- ప్రజాశక్తితో కార్మికశాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌కుమార్

8లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సోమవారం సాయంత్రం): 6.26

సహరీ (మంగళవారం ఉదయం): 4.44

బిజెపి విధానాలపై 14 నుండి ప్రచారోద్యమం

(మొదటి పేజీ తరువాయి)

మారుతి వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంటూరు, నరసరావు పేటలోని సిపిఐ కార్యాలయాల్లో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, రాజధానికి, పోలవరానికి, ఇతర విభజన హామీల అమలుకు నిధులు కేటాయించలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను నిలబెట్టే చర్యలు లేవన్నారు. జిఎస్‌టి పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. రాష్ట్రాలకు తగిన నిధులు ఇవ్వకుండా సమాఖ్య విధానానికి తూట్లు పొడుస్తుందని మండిపడ్డారు. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై సిబిఐ వంటి సంస్థలను ప్రయోగించి నిర్బంధం ప్రయోగిస్తోందని విమర్శించారు. ఆయా విధానాలపై ఏపీలో వైసిపి, తెలుగుదేశం, జనసేన పల్లెత్తు మాట మాట్లాడకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 14న ఉదయం గుంటూరు, లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రచారం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ ప్రచారంలో భాగంగా పాదయాత్రలు, కరపత్రాలు పంపిణీ, పోస్టర్లు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటామని చెప్పారు. జిల్లా స్థాయిలో సభలు ఉంటాయన్నారు. గుంటూరు సమావేశంలో సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, కె.మాల్యాద్రి, సిపిఎం జిల్లా నాయకులు ఈమని అప్పారావు, సిపిఐ జిల్లా నాయకులు చిన్ని తిరుపతయ్య, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు. నరసరా వుపేట సమావేశంలో సిపిఎం నాయకులు డి.శివకుమారి, షేక్ సిలార్‌మసూద్, సిపిఐ నాయకులు కె.రాంబాబు, బి.శ్రీనివాస రావు, యు.రాము, వి.వెంకట్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

శ్రావణ్‌కుమార్ పాదయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి -మేడికొండూరు

తాడికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ తలపెట్టిన సామాజిక న్యాయ చైతన్య యాత్ర ఆదివారం మండలంలోని వరగానిలో ఘనంగా ప్రారంభమైంది. పాదయాత్రగా బయలుదేరి మందపాడు నుండి విషదలలో రాత్రికి పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తాడికొండ నియోజకవర్గంలో గత 4 ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రజల సంక్షేమం మరిచి నాయకులు బాధ్యతలు విస్మరించారన్నారు. యాత్రలో భాగంగా ప్రతి గ్రామంలోని సమస్యలను తెలుసుకుని వాటిని టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ యాత్రకు టిడిపి మాజీ మంత్రులు సంఘీభావం తెలిపారు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు, నక్క ఆనందబాబు, టీడీపీ నాయకులు దండా సామిరెడ్డి, పాములపాడు శివన్నారాయణ, మల్లిపెద్ది రమేష్ పాల్గొన్నారు.

6న లింగంగుంట్లకు సిఎం జగన్

ప్రజాశక్తి - చిలకలూరిపేట


ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి విడదల రజని

రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 6న మండలంలోని లింగంగుంట్లలో ప్రారంభించనున్నారు. ఈ నేపత్యంలో ఏర్పాట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదివారం పరిశీలించారు. సభాప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ అంశాలపై అధికారులతో మాట్లాడారు. నరసరావుపేట, చిలకలూరిపేట, పోతవరం, నాదెండ్ల, అప్పాపురం నుంచి లింగంగుంట్లకు వచ్చే అన్ని మార్గాల్లో పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని, తాగునీరు, భోజన సదుపాయాల్లోనూ లోటుపాట్లు రాకుండా చూడాలన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తోందని, ప్రజలు వీటి ద్వారా లబ్ధి పొందాలని కోరారు.

చదువుతో పాటు సమాజంపై బాధ్యత అవసరం

- కేంద్ర మాజీమంత్రి సుజనా చౌదరి
- కమ్మ హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, సమాజంపై బాధ్యతలు చాలా అవసరమని కేంద్ర మాజీ మంత్రి యలమంచిలి సుజనా చౌదరి అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక అరండల్ పేట కళాశాల విద్యార్థుల వసతిగృహం శతాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హాస్టల్ పాలకమండలి అధ్యక్షులు డాక్టర్ కొండబోలు బసవ పున్నయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సృజన చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతూ సమాజంలోని మిగతా కులాల వారితో సఖ్యతగా ఉంటూ సమాజ హితం, అభివృద్ధి కోరుకోవాలని సూచించారు. 100 ఏళ్ల క్రితం దాతల సహకారంతో ప్రారంభించిన వసతిగృహం వేలాదిమంది ఆకలి తీర్చి ఎంతో మందిని ప్రయోజకులను చేసిందన్నారు. హాస్టల్ అభివృద్ధికి పది ఏళ్లపాటు ప్రతి ఏడాది రూ.5 లక్షలు సృజన ఫౌండేషన్ ద్వారా అందిస్తామని, బైపిసి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతి ఏడాది ఒకరికి తమ మెడికల్ కళాశాలలో ఉచిత సీటును కేటాయిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు డాక్టర్ కె కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అనేకమంది ఈ వసతి గృహంలో చదువుకొని ఆయా రంగాలలో ప్రముఖులుగా వెలుగొందారని చెప్పారు. ఈ సందర్భంగా శతజయంతి ఉత్సవాల వెబ్ సైట్‌ను సృజన చౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మద్దినేని గోపాలకృష్ణయ్య, రాయపాటి శ్రీనివాస్, యలమంచిలి శివాజీ, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎం.రత్నగిరి బాబు, డాక్టర్ పి.శివశంకర్, కార్యదర్శి మందలపు బంగారు బాబు, సహాయ కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి బి.శ్రీనివాసరావు, పి.సుశీల పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

సుజనా చౌదరితో టిడిపి నాయకులు భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి


మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలాపటి రాజేంద్ర ప్రసాద్

కేంద్ర మాజీ మంత్రి వై.సుజానా చౌదరితో ఆదివారం పలువురు టిడిపి నాయకులు గుంటూరులో భేటి అయ్యారు. మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నివాసంలో కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు తదితరులు సుజనా చౌదరితో కలసి వివిధ అంశాలపై చర్చించారు. రాజధాని అమరావతిపై ప్రదానంగా చర్చించారు. 1200వ రోజు సభ జరిగిన తీరును సుజనా చౌదరి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుజనా చౌదరి మీడియాతో మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో సత్యకుమార్‌పై దాడి చేయడం వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటం కోసం తాను పాత స్నేహితులతో కలిసేందుకు ఆలపాటి ఇంటికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఇందుకోసం పార్టీలకు అతీతంగా రాజధానిని ఏవిధంగా కాపాడుకోవాలన్న అంశంపై చర్చించామన్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు ప్రజాస్వామ్య వాదులంతా కలసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరంపై సుజనాచౌదరితో సమావేశం అయినట్టు తెలిపారు.



టీనా చౌరిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

నృత్య కళాకారి టీనా చౌదరికి ఎన్టిఆర్ పురస్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వం,రాజకీయ జీవితం,నటించిన సినిమాలపై జరిగే చర్చా కార్యక్రమాన్ని ఆదివారం కొత్తపేట దేవభక్తుని భాపేశ్వరరావు పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ టివి నృత్యకళాకారిణి టీనా చౌదరిని ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి ఎన్టీఆర్ పురష్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో వక్తలు ఆళ్ల నాగేశ్వరరావు, పి.రమ్యులు రాజకీయ మార్గదర్శకుడిగా ఎన్టీఆర్ అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు సత్కరించారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, జి.ప్రసాద్, జి.సీతారత్నం, శివకుమారి, లక్ష్మి దేవిశెట్టి, భాస్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


కుంచనపల్లిలో మట్టలతో ర్యాలీ చేస్తున్న చిన్నారులు, పాస్టర్

ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి ఆంధ్ర ఇవాంజెలికల్ చర్చి ఆధ్వర్యంలో చిన్నారులు ఈత మట్టలకు పూలను అలంకరించుకొని వీధులలో ర్యాలీగా తిరిగారు. పాస్టర్ డి.రూబేను మాట్లాడుతూ పునరుద్ధాన పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు సోదరీమణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు నల్లపు రాంబాబు, గంగోలు వెంకయ్య, బిరుదు గడ్డ లోకయ్య డేవిడ్, ఎన్.దావీదు, బిరుదుగడ్డ శివ, తదితరులు పాల్గొన్నారు. **తెనాలి:**మట్టలాదివారం సందర్భంగా మారీసుపేట, చెంచుపేట, చినరావూరు, ఐతానగర్, చినరావూరుతోట తదితర ప్రాంతాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పూలతో అలంకరించిన మట్టలతో వీది వీధినా ప్రదర్శన చేశారు. **మంగళగిరి**:మంగళగిరి పట్టణంలో పలు చర్చిలలో ఆదివారం మట్టల ఆదివారం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో మట్టలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు చర్చిల ఫాదర్లు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.**తుళ్లూరు:** ఆదివారం మట్టల ఆరాధన ఘనంగా నిర్వహించారు .స్థానిక సెయింట్ పాల్ లూథరన్ దేవాలయంకు చెందిన క్రైస్తవ సోదరులు ర్యాలీ జరిపారు. అనంతరం దేవాలయంలో ఫాస్టర్ నల్లపు సుధాకర్ దైవ వాక్య సందేశాన్ని అందించారు.తుళ్లూరుతో పాటు అన్ని గ్రామాల్లో మట్టల ఆరాధన నిర్వహించారు. **పెదనందిపాడు రూరల్.** మట్టల ఆదివారం సందర్భంగా మండలంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం చిన్నారులు మట్టలను పట్టుకొని వీధులలో ప్రదర్శన నిర్వహించారు..

అకాల వర్షం.. బీభత్సం..



(మొదటి పేజీ తరువాయి)

వార్డులతోపాటు, అనేకచోట్ల విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. 19వ వార్డులో విద్యుత్ స్తంభం పూర్తిగా ఒకవైపుకు వాడటంతో కరెంటు తీగలు కిందికి వేలాడుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలుల ప్రభావానికి కరెంటు తీగలు తెగిపోగా కొన్ని స్తంభాలు కూలిపోయి విద్యుత్ సరఫరా నిలిచింది. రాత్రి 8 గంటలైనా విద్యుత్‌ను పునరుద్ధరించలేదు. దీంతో దోమల స్వైర విహారంతో ప్రజలు అల్లాడారు.





మాట్లాడుతున్న సినీ దర్శకుడు సి. ఉమామహేశ్వరరావు



ప్రదర్శనలను తిలకించేందుకు హాజరైన ప్రేక్షకులు

ముగిసిన నాటకోత్సవాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట/ యడ్లపాడు

పుచ్చలపల్లి సుందరయ్య 27 నాట కోత్సవాలలో భాగం గా చివరిరోజున ఆదివారం నాడు యడ్లపాడులో ఎం.వి. చౌదరి కళావేదికపై నాటికలు ప్రదర్శించారు. జరిగాయి. ఈ కార్య క్రమానికి అధ్యక్షులుగా ముత్తవరపు సురేష్ బాబు వ్యవ హరించారు. మొదటి నాటకగా రసఝరి పొన్నూరు-నిడుబ్రోలు వారి 'కాపలా 'ను ప్రదర్శించారు. ఈ నాటిక రచన యల్లాప్రగ డ భాస్కరరావు కాగా, దర్శకత్వం. వైఎస్ కృష్ణేశ్వరరావు. ఎవరి బుద్ధికి వారే కాపలా కాసుకోవాలనేది ఈ నాటిక సారాంశం. అనంతరం కాపలా నాటిక బృం దానికి వారికి నగదు బహుమతి, మెమొం టోను ప్రముఖ పిల్లల వైద్యులు,ఇండియన్ మెడి కల్ అసోసియషన్ పట్టణా ధ్యక్షులు డాక్టర్ కొల్లా అమర్ అందజేశారు. పది ప్రేక్షకులకు బహుమతులు అందజేశారు.

రెండవ నాటికగా శ్రీ సాయి ఆర్ట్స్ , కొలకలూరు వారి 'ప్రేమతో నాన్న' నాటిక ను ప్రదర్శించారు. మూల కథ శ్రీ విజ యార్కే, కాగా నాటకీకరణ రావి నాగేశ్వర రావు. దర్శ కత్వం గోపరాజు విజయ్. మూడో నాటికగా పండు క్రియే షన్స్ కొప్పోలు వారి 'పక్కింటి మొగు డు'ను ప్రదర్శించారు. దీని రచన గోవింద రాజులు నాగేశ్వరరావు. దర్శ కత్వం బి.నాగేశ్వర రావు. అనంతరం ప్రత్యేక ప్రదర్శనగా హైదరాబాదు క్రాంతి క్రియేషన్స్ నాటిక 'వేలి మీద సిరా చుక్క'ను ప్రదర్శించారు. దీని రచన జరుగుల రామారావు. దర్శ కత్వం డాక్టర్ రాజ్ ఎ.



రసఝరి సంస్థ 'కాపలా' నాటికలో ఓ సన్నివేశం

నిర్వహణ బాగుంది

ముఖ్య అతిథి షాఖా నీలికంఠం కరుణన్ మాట్లాడుతూ నాటకోత్స వాల నిర్వహణ బాగుందని, మంచి భవిష్యత్తు ఉందని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వా హకు లను ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుంద రయ్య ఆదర్శ నీయులని కొని యాడారు. రాబోయే కాలంలో లౌకిక మతా తీత భావనలు పెరిగి ప్రజానీకం,దేశం సుభి క్షంగా ఉం డాలని ఆకాంక్షించారు.

ప్రత్యేక అభినందనలు

ప్రత్యేక అహ్వానితులు, సినీ నటులు సి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ నాటక రంగం అంతరించి పోతున్న ఈ రోజుల్లో మహానుభావుడు పుచ్చలపల్లి సుం దరయ్య పేరిట నిరాటంకంగా ఇరవై ఏళ్లుగా వీటిని నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక అభి నందనలు తెలిపారు. అభ్యుదయ భావాలతో నాటకాలు వేస్తున్న కళాకారులకు కూడా అభినందనలు తెలిపారు.



శ్రీ సాయి ఆర్ట్స్ 'ప్రేమతో నాన్న'నాటికలో ఓ సన్నివేశం



పండు క్రియేషన్స్ 'పక్కింటి మొగుడు' నాటికలో ఓ సన్నివేశం

దుగ్గిరాలలో వరుస చోరీలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి వ్యవసాయ శాఖ వారి కార్యాలయం ఎదురుగా ఉన్న బజారులో యశ్వంత్ అనే యువకుడికి చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. గత నెల 24వ తేదీ శుక్రవారం రాత్రి రైలుపేటలోని రేషన్ డీలర్ మురళీ కి చెందిన ద్విచక్ర వాహనం దొంగలించడంతోపాటు వైన్ షాపులో పనిచేసేవాచ్ మెన్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. శివాలయం సెంటర్లోని ఒక టీ స్టాల్ లో అదే రోజు రాత్రి దొంగతనం జరిగింది.మూడు ప్రాంతాల్లో కూడా సిసి కెమెరాలు ఉండటం విశేషం. సిసి కెమెరాలో రికార్డ్ అయిన ఫుటేజీలు సైతం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఇంత జరిగినా పోలీసులు, దొంగలను పట్టుకోవాల్సింది పోయి దొంగతనం కేసులు కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

ఉరేసుకుని ఆత్మహత్య



ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక నెహ్రూ నగర్ మొదటి లైన్ లో నివాసం ఉంటున్న కె.సత్య నారాయణ(50) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథనం ప్రకారం సత్యనారాయణకు భార్య,ఇద్దరు పిల్లలు, వివాహమైన కూతురు ఉన్నారు. ఆమె అమరావతి సమీపంలో ఉంటుంది. కుమా రుడు తెలంగాణ ప్రాంతంలోని కామారెడ్డిలో బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. భార్య కుమారుడు వద్దే ఉంటుందని తెలిపారు సత్యనారాయణ మద్యానికి బానిస అయ్యాడని, శుక్రవారం సాయంత్రం మద్యం తాగి కనిపించాడని ఆ మత్తులోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు అంటున్నారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు ఆదివారం సాయంకాలం ఇంట్లోంచి దుర్వాసన వస్తుండ డంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెళ్లి మృదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం కోసం తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేస్తున్నట్లు పట్టణ ఎస్సై అరుణరెడ్డి తెలిపారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జివి ఆంజనేయులు

క్యాలిగ్రాఫి పరీక్షల్లో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణములోని కుమ్మరి బజార్ కు చెందిన పూసపాటి తేజ, ఇందిరా నగర్ కు చెందిన షేక్. బీబీ జాన్ ఇరువురు వినుకొండ పట్టణం లోని వేరువేరు ప్రేవేట్ పాఠశాలలో ఉపా ధ్యాయులుగా పనిచేస్తున్నారు. గత నెల 27వ తేదీన నిర్వహించిన ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ నిర్వహించిన పరీక్షలలో తేజ ఫ్రూడ్స్ పై వ్రాసినందుకు మరియు బీబీ జాన్ కురగాయలపై రాసినందుకు రాష్ట్రంలో నలుగురి ఇంటర్నేషనల్ వర్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకోగా అందులో వినుకొండకు చెందిన ఇరువురు వార్డు లో పొందారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజ నేయులు ఆదివారం ఇరువురి అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. శివశక్తీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అదజేశారు. ఈ సంద ర్భముగా జి.వి. మాట్లాడుతూ వినుకొండకు ఇలాంటి అవార్డులు సాధించటం చాలా గర వ్కారణంగా ఉందని అన్నారు.

ఆసరా సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఆదివారం ఉదయం, సాయంత్రం డ్వాక్రా మహిళలకు, సచివాలయం కన్వీనర్లకు, గృహ సారథులకు ఆసరా మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్‌జిఒ కాలని, మల్లారెడ్డినగర్, ఇస్కాన్ టెంపుల్ వద్ద గల అయ్యప్పస్వామి గుడిలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని స్థానిక 24,25,28,29,30,31 డివిజన్లకు , 18,19,20,22,23 డివిజన్లకు చుట్టుగుంట పోలేరమ్మ గుడివద్ద ఈ మీటింగ్‌లు జరిగాయి. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు, ఎమ్మెల్సి చంద్రగిరి ఏసురత్నం , గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కావటి మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

నగర పాలక సంస్థ పాఠశాలల్లో వాసవి మణికంఠ గుంటూరు సభ్యులు సరస్వతి దేవి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. ఆదివారం శ్రీ జలగం రామారావు మెమోరియల్ మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్, కావటి శంకర రావు మునిసిపల్ కార్పోరేషన్ హై స్కూల్‌లో వాసవి మణికంఠ గుంటూరు సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవి మణికంఠ గుంటూరు, మహిళా శక్తి గుంటూరు సభ్యులు గుంటూరు గుంటూరు నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.



జలగం రామారావు పాఠశాలలో విధ్యనభ్యశించిన పూర్వ విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహాలు ఏర్పాటు చేయుడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వాసవి మణికంఠ గుంటూరు సభ్యులు గోనుగుంట్ల జయంత్ కుమార్ గిరిజా శాంత ప్రసాద్, బోలిశెట్టి వెంకటేశ్వర రావు, జుజ్జూరి శ్రీనివాసరావు, మాజేటి మనికంఠ ప్రసన్న, మాజేటి స్వాతి, పారేపల్లి శ్రీనివాసరావు, పారేపల్లి మంజుల, పోలిశెట్టి నాగరాజు, పోలిశెట్టి దుర్గ భావాని,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పోతురాజు సమతా, వేములపల్లి జ్యోతి పద్మజ, నిమ్మల వెంకట రమణ, గేదెల నాగ రంగమని రమేష్, గుంటూరు తూర్పు నియోజకవర్గ మహిళా నాయకురాలు షేక్ నూరి ఫాతిమా, హై స్కూల్ పదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'ఇదేం కర్మ'లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు

ఎలాంటి ఆంధ్రప్రదేశ్ కావాలో ప్రజలు నిర్ణయించాలి

మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అప్పుల ఆంధ్రప్రదేశ్ కావాలో అభివృద్ధి పథంలో పయనించే ఆంధ్రప్రదేశ్ కావాలో ప్రజలు నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు అన్నారు.మండలంలోని రుద్ర వరంలో ఆదివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీల గెలుపుతో వైసిపిలో వణుకు మొదలైందని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమం పేరుతో సామాన్య ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారన్నారు. ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ వర్గాల ధన,మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ప్రశ్నించిన వారి పై దాడులు చేస్తూ తప్పుడు కేసులు పెడుతూ భయాందోళన లకు గురి చేస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని చూడలేదని, ఈ నాలుగేళ్ళ వైసిపి పాలనలో అభివృద్ధి లేకపోగా అరాచకాలు పెరిగా యని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా పక్క రాష్ట్రాలు నవ్వుకునేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇతర రాష్ట్రాలకు దీటుగా ఏపి అబివృద్ధి చెందాలంటే మళ్లీ టిడిపి అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, తురకపాలెం, నార్నె పాడు సర్పంచులు చంద్రశేఖర్,యల్లమంద,గుర్రం నరేంద్ర, వందనా దేవి, చౌటా శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా విలేకరులు

ఈస్టర్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవులు సత్తెనపల్లిలో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా క్రైస్తవులు జరుపుకుంటారు. లూథరన్ చర్చి, బాగ్స్ మెమోరియల్ సెంటినరీ చర్చి ఆధ్వర్యంలో చిన్నారులు ఈత మట్టలతో ప్రదర్శన చేశారు. ఈత మట్టలను పూలతో ఆకర్షణీయంగా అలంకరించి, వాటిని చేతబూని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయా చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో క్రైస్తవులు పాల్గొన్నారు. వినుకొండలోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్టు చర్చి వారి సండే స్కూల్ పిల్లల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం నిర్వహించారు. సండే స్కూల్ చిన్న పిల్లలు ఎబిఎం కాంపౌండ్ వీధుల్లో పాటలు పాడుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెవరెండ్ పత్రా ఫిలిప్ ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు పి. సాల్మన్ రాజు, సంఘ వైస్ సెక్రటరీ కట్టింపూడి. నాగేశ్వరరావు, సంఘ వైస్ ప్రెసిడెంట్ శిఖా ఆనందరావు పాల్గొన్నారు. మండల కేంద్రం అమరావతి, ధరణికోటలలో మట్టల ఆదివారం వేడుకలను నిర్వహించారు. పరిశుద్ధ యోహాను లూథరన్ పాస్టర్ రెవరెండ్ కట్టుపల్లి. పాల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి తరలిన కార్మికులు, కర్షకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్రంలోని మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతు, కార్మిక సం ఘాలు తలపెట్టిన ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గంలోని 80 మంది కార్మిక, కర్షకులు శనివారం రాత్రి తరలి వెళ్లారు. ఈ మేరకు వారు సత్తెనపల్లిలోని సిపిఎం కార్యాలయం నుండి తాలూకా సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దళ నాయకులు పెండ్యాల మహేష్ మాటాడుతూ సత్తెనపల్లి నుండి బస్సులో విజయవాడ వరకు చేరుకొని అక్కడి నుండి రైల్లో ఢిలీకి వెళతామని చెప్పారు. 'మోడీ నిరంకుశ పాలన నశించాలి', 'వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలి', 'రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి' అనే మొదలైన నినాదాలు ఈ ప్రదర్శనలో చేశారు.



ఢిల్లీ బయలుదేరిన సత్తెనపల్లి నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, కర్షకుల ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 5న నిర్వహిస్తున్న పోరాట ప్రదర్శనకు ప్రజలు మద్దతు నివ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఆందోళన చేసి వ్యతిరేకించిన నల్ల చట్టాలను రద్దు చేస్తామని, రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ఇప్పటివరకు వాటిని హామీనీ నెరవేర్చ లేదని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్లుగా విభజించడాన్ని కార్మికులు నిరసిస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సురేష్ రాజా, రాజారపు మునివెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నవీన్, తిరుమల లక్ష్మి, నాగేంద్రుడు, బుజ్జి పాల్గొన్నారు.



వినుకొండలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం పట్టణ కమిటీ

సిపిఎం సీనియర్ నాయకులు మురహరిరాజుకు మృతి

ప్రజాశక్తి-నరసరావుపేట

సిపిఎం నరసరావుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు సరికొండ మురహరి రాజు తుదిశ్వాస విడి చారు. అనారోగ్యంతో బాధపడుతున్న మురహరిరాజు స్థానిక రామిరెడ్డిపేటలోని స్వగహంలో ఆయన ఆది వారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, మురహరి రాజు మృతదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివా ళులర్పించారు. మృతదేహంపై పార్టీ జెండా కప్పి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం రొంపి చర్లలో పార్టీ బలోపేతానికి మురహరిరాజు చేసిన కృషిని కొనియాడారు. తన జీవితాన్ని పార్టీ కోసం త్యాగం చేశారని, పార్టీ పిలుపు నిచ్చిన ప్రతి కార్యక్రమంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారని చెప్పారు. నేటి కమ్యూ నిసులకు మురహరిరాజు జీవితం ఆదర్శ నీయమన్నారు.మురహరిరాజు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు డి.శివ కుమారి, సిలార్ మసూద్, సరికొండ వెంక టేశ్వర రాజు, సయ్యద్ రబ్బాని, డి.సుభాష్ చంద్ర బోస్‌లు ఉన్నారు. మురహరిరాజుకు భార్య, ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అమెరికాలో ఉన్న ఆయన కుమారుడు లెనిన్ ఆదివారం బయలుదేరారని మురహరిరాజు అల్లుడు ఏలూరు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి లింగరాజు తెలిపారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు చెప్పారు.



మురహరిరాజు భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాలర్పిస్తున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు.. ఇన్సెట్లో మురహరిరాజు (ఫైల్)

మురహరిరాజు మృతి తీరనిలోటు

సీనియర్ నాయకులు మురహరిరాజు మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్. ఆంజనేయ నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల రావు,కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టిక్కెట్ సాధిస్తా

- ప్రస్తుత నేత తీరుతో దయనీయంగా పరిస్థితి
- వైసిపి నాయకులు చిట్టా విజయభాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

అందరి సహకారం ఉంటే అధినాయకత్వంతో మాట్లాడి వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి టిక్కెట్ సాధిస్తానని వైసిపి నాయకులు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో వైయస్సార్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నియోజక వర్గంలో కార్యకర్తలు, నాయకులు ఎలాంటి దయనీయ స్థితిలో ఉన్నారో అందరికీ తెలుసని, దీనికి ప్రధాన కారణం ఉన్నత పదవులను కైవసం చేసుకున్న స్థానిక నేత ఎవర్నీ పట్టించుకోక పోవడమేనని విమర్శించారు. మైకుల్లో ఊక దంపుడు ఉపన్యాసాలిస్తేనో, పోలీసు సైరన్ల మధ్య తిరిగితేనో, ఏసీ గదుల్లో ఉంటేనో నాయకుడు కాదని, ప్రజల మధ్య ఉండాలని అన్నారు. స్థానిక నేత నిర్లక్ష్యపు చర్యల వలన ఇక్కడ పార్టీ మనుగడే ప్రశ్నార్ధకంగా మారిందని విమర్శించారు. ఏ కార్యకర్త, ఏ నాయకుడు కూడా తమ కష్టాల గురించి నేరుగా స్థానిక నేతకు చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. తాను 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, వైఎస్ఆర్ కుటుంబంతో ఎనలేని సంబంధం ఉందని చెప్పారు. సమావేశానికి హాజరైన వారికి బెదిరింపులేమైనా వస్తే తనకు చెప్పాలని, వారికి అండగా వుంటానని, వారికి అండగా ఎంత దూరమైనా వెళ్తానని అన్నారు. జూన్ ఒకటి నుండి ప్రతి గ్రామం, ప్రతి ఒక్కరి ఇంటికీ వెళ్లి, జరుగుతున్న పరిణామాలపై వారితో చర్చిస్తానని, త్వరలో ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తానని అన్నారు. సమావేశంలో కోటనెమలిపురి, ఉప్పలపాడు ఎంపిటిసిలు అంజిరెడ్డి, భద్రారెడ్డి, బొల్లారం సర్పంచ్ బి.వెంకటరెడ్డి, గుడిపూడి, లంకెలకూరపాడు మాజీ సర్పంచ్‌లు నాగేశ్వరావు, ధర్మారెడ్డి, కొమెరపుడి నాయకులు బాజీ, సొసైటీ అధ్యక్షులు పాపిరెడ్డి పాల్గొన్నారు.



వైయస్సార్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న చిట్టా విజయభాస్కరెడ్డి

నొప్పి లేకుండా గొంతులో ఇరుక్కున్న ఎముక బయటకు..

ప్రజాశక్తి - నరసరావుపేట

గొంతులో ఎముక ఇరుక్కుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని అశ్వ్యార్ హాస్పిటల్ వైద్యులు కాపాడారు. ఈ మేరకు వివరాలను డాక్టర్ యండమూరి నిఖిలేష్ ఆదివారం వెల్లడించారు. నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన ఉప్పుటూరి లక్ష్మీ నరసమ్మ (80) గత ఆదివారం చికెన్ తింటుండగా గొంతులో ఎముక ఇరుక్కుంది. వారం రోజులుగా ఇబ్బంది పడుతుంగా.. ఆ ఎముకను ఎండోస్కోపీ ద్వారా నొప్పి లేకుండా ఐదు నిమిషాల్లోనే బయటకు తీశారు. ఎముక పేగులోకి వెళ్లి ఉంటే ప్రాణానికే ప్రమాదమని వైద్యులు చెప్పారు.





గుంటూరులో ఢిల్లీకి వెళ్తూ ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు


మేడికొండూరు నుంచి ఢిల్లీకి బయలు దేరిన నికో కార్మికులు


ఆత్మకూరులో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి -గుంటూరు

కార్మిక, వ్యవసాయ కార్మిక రంగాల చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు చలో ఢిల్లీని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు, సిపిఎం నాయకులు గుంటూరు నుండి ఢిల్లీకి నాయకులు బయలు దేరి వెళ్తూ ప్రచారం నిర్వహించారు.

మేడికొండూరు: పేరేచర్ల నికో కార్మికులు మహేష్, వెంకటేశ్, మీరస లు ఢిల్లీ ధర్నాకు బయలుదేరారు. వారికి మండల సిఐటి యు, అధ్యక్షుడు ఎస్‌కే. భాష, మండల సిపిఎం కార్యదర్శి బొట్ల రామకృష్ణ స్వాగతం పలికారు. పేరేచర్ల గ్రామంలో ఎస్‌కే భాషా, రామకృష్ణలు ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరారు.ధర్నా గురించి గ్రామంలో తిరుగుతూ కరపత్రాలు పంచారు.

మంగళగిరిరూరల్ : కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతుల హక్కులను కాపాడుకునేందుకు ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ రాజధానిలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఆత్మకూరులో చలో ఢిల్లీ గోడ ప్రతులను ఆదివారం ఆవిష్కరించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సంఘాల నాయకులు వుద్దంటి దుర్గారావు,అజయ్, సీతా రామాంజనేయులు, డి.పద్మనాభ శర్మ, ఆనందం బాబ్జి, రామారావు, చిట్టేల గిరిధర్ రావు,వద్ది సుబ్రహ్మణ్యం బిట్ర రాంబాబు పాల్గొన్నారు.

పది పరీక్షలకు బందోబస్తు : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ తెలియజేశారు. పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుందని, పరీక్ష జరిగే ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే సమయంలో ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా అధికారులను నియమించామని, పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున కేంద్రాల ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన డయల్ 100కి లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 8688831568కు సమాచారం అందించాలని కోరారు.

నిబద్ధత, అంకితభావాలే ఎదుగదలకు పునాది


ట్రాన్స్ మీడియా ప్రతినిధిని సత్కరిస్తున్న డాక్టర్ ఎం.కిషోర్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థి ఏరంగంలో అయినా రాణించాలన్నా, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నా నిబద్ధత,అంకిత భావాలు అత్యంత ముఖ్యమని ఎంహెచ్ఎస్. డీన్ డాక్టర్. ఎం.కిషోర్ బాబు అన్నారు. కెఎల్ విశ్వవిద్యాలయంలో ఆదివారం బిఎఐఎఎస్ విబాగం ఆధ్వర్యంలో ఆత్రోబ్-2023 పేరిట జాతీయ యువజనోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న రంగం ఏదైనా దానిలో కూలంకషంగా జ్ఞానాన్ని సముపార్జించాలని, అప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. ఎంపికచేసుకున్న గొప్ప లక్ష్యమైన ఐఎఎస్ సాధించాలంటే మొక్కవోని పట్టుదల,దీక్ష, నిత్య తపన కలిగివుండాలన్నారు. బిఎ.విభాగ అధిపతి డా.కె.ఎస్. వెంకటేశ్వరకుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగివుండే నైపుణ్యాలను బయటకు తీసి వారిలో నాయకత్వ లక్షణాలు, కార్య నిర్వహణా సామర్థ్యాలను పెంపొందించటమే ధ్యేయంగా సాంస్కృతిక పోటీలను నిర్వహించామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 500కు పైగా హాజరైన అనేక కళాశాలలకు చెందిన విద్యార్థులు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. బృందగీతాలు, సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలు, సంగీత విభావరులు, జెస్ట్ ఏ మినిట్, వ్యాసరచన, వక్తృత్వం మొదలైన సాహిత్య పోటీలు, క్విజ్ ,బి యాన్ ఆరిటర్,పొటాటోసాక్, షూట్ ది టార్గెట్,డంబ్ క్రేడ్స్ మొదలైన 30 రకాల అంశాలలో పోటీలు జరిగాయన్నారు. ప్రతి విభాగంలోను ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కాష్ ప్రైజుతో పాటు,ప్రోత్సాహక బహుమతులు, పాల్గొన్న వారికి ధృవపత్రాలను వర్సిటీ అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయికుమార్, ఆత్రోబ్ కన్వీనర్- డా.అవినాష్ రంజన్, అధ్యాపకులు, విద్యార్థి కన్వీనర్లు కుమారి తెనాలి అపూర్వ, కుమారి ప్రీతి,విద్యార్థులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ఉగాది బాలోత్సవం అభినందన సభలో పిన్నమనేని మురళీకృష్ణ


బాలోత్సవంలో పాల్గొన్నవిద్యార్థులతో నిర్వాహకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

కుంచనపల్లి అరవింద హైస్కూల్లో గత నెల 22వ తేదీన ఉగాది బాలోత్సవంలో వాలంటీర్ల సేవలు అభినందనీయమని బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ అభినందించారు. వాలంటీర్లతోపాటు ఉత్సవాల్లో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారి అభినందన సభ ప్రగతి బాల విద్యాలయం ప్రిన్సిపల్ పి.గిరిజ అధ్యక్షతన బైపాస్ రోడ్డులోని అమరావతి ఐకాన్ గేటెడ్ కమ్యూనిటీ మీటింగ్ హాల్లో ఆదివారం నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ బాలబాలికల్లో దాగిఉన్న మేథోశక్తిని వెలికితీయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తి నాయకులు వేషధారణల్లో చూసుకుని మురిసిపోతున్నారని అన్నారు. పిల్లల్లోని శక్తియుక్తులను వెలికితీయడానికి బాలోత్సవాలు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. సమాజంలో మార్పులు సహజమని, దానికి అనుగుణంగా విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిణామాలను గమనించాలని కోరారు. ఆంధ్ర నాటక కళా సమితి అధ్యక్షుల నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో బాలోత్సవాలు రెండు నుంచి మూడు రోజుల పాటు నిర్వహించాలని, అందుకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యత ఉంటుందని, దాన్ని వెలికితీయడమే బాలోత్సవం ఉద్దేశమని అన్నారు. మంగళగిరి విజె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ మనందరికి ఎంతో ఇచ్చిన సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే భావన అందరిలోనూ రావాలని ఆకాంక్షించారు. తమ కళాశాల నుంచి కూడా వాలంటీర్లుగా పాల్గొని సేవలందించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. మంగళగిరి సిటీకేబుల్ ఎమ్‌డి రావూరి రమేష్ మాట్లాడుతూ వచ్చే బాలోత్సవం మంగళగిరిలో నిర్వహించాలని నిర్వాహకులు ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బాలోత్సవం విజవంతం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు యు.రాజశేఖర్ మాట్లాడుతూ బాలోత్సవంలో న్యాయనిర్ణేతలుగా తాము సూచించిన ఉపాధ్యాయులు పని చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉగాది బాలోత్సవంలో బాలబాలికలు, తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించిందని, 470 మంది మంది తమ నైపుణ్యాలను ప్రదర్శించారని తెలిపారు. కార్యక్రమంలో బాల్సోతవం నిర్వాహకులు సిహెచ్.సుమ, ఇర్ల వెంకటేష్ పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రం ఆవిష్కరిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్, తదితరులు

6న పెరియార్ రీడర్ పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రెవెన్యూ సర్వీసెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో ఈనెల 6న జరగనున్న ద్రవిడ ఉద్యమ నిర్మాత, ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు ఇ.వి.పెరియార్ రామస్వామి నాయకర్ రచనల సంకలనం 'పెరియార్ రీడర్ పుస్తకం' పరిచయ సభ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. సభ ఆహ్వాన పత్రికను ఆదివారం బ్రాడీపేట, మద్రాస్ కాఫీ హెూటల్ వద్ద ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో సాంస్కృతిక రంగంలో అవాంఛనీయ పరిస్థితులు నెలకొన్నాయని, వీటిని ఎదుర్కోవటానికి పెరియార్ రామస్వామి నాయకర్ సిద్ధాంతాలు దేశానికి ఎంతో అవసరమన్నారు.ఆహ్వాన పత్రం ఆవిష్కరణలో కవి జర్నలిస్టు బి.విల్సన్, కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి సాహితీ సమితి సభ్యులు అలోకం పెద్దబ్బాయి, జొన్నలగడ్డ రామారావు, కవి ఎస్.ఎం.సుభాని, తాటికొండ నరసింహారావు, కాపు శ్రీనివాస్, బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.



అధికారులుతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ఆదర్శ గ్రామంగా అంకిరెడ్డిపాలెం

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నగర శివారు గ్రామమైన అంకిరెడ్డిపాలెం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామని ఎమెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. గ్రామంలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, బాస్కెట్‌బాల్ కోర్టు, శ్మశానవాటిక ఏర్పాటు పనులను ఏపీ గ్రినింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.రాజశేఖరరెడ్డి, కార్పొరేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ ఆదివారం పరిశీలించారు. వసతులతో పాటు గ్రీనరీకీ ప్రాధాన్యం ఇవ్వాలని, సుందరీకరణతో అందమైన పూదోటలా శ్మశానవాటికను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. చెరువు చుట్టూ అందరికీ ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బాస్కెట్‌బాల్ కోర్టు, రెండు వైపులా ఆర్చీలు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత వేసవిలో సివిల్ పనులు పూర్తి చేసి వర్షాకాలం నాటికి ప్లాంటేషన్ చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్పొరేటర్ శ్యామల వెంకటరమణ బ్రహ్మారెడ్డి, ది చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం అధ్యక్షులు అప్పిరెడ్డి, మాజీ అధ్యక్షులు కుర్రి సాంబిరెడ్డి, స్థానిక నాయకులు పుల్లారెడ్డి, సంజీవరెడ్డి, గంగాధరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కిషోర్‌రెడ్డి, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), కార్పొరేషన్ ఈఈలు కొండారెడ్డి, సుందరరామిరెడ్డి, డీఈ కల్యాణరావు, ఏఈ రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



మదమంచి పార్టీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులను సన్మానించిన జివి ఆంజనేయులు

కళ్యాణ మండపం నిర్మాణం అభినందనీయం

ప్రజాశక్తి - వినుకొండ

శ్రీ మదమంచిపాటి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టడం ఎంతో అభి నంద నీయమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. కళ్యాణ మండపం నిర్మాణానికి గతంలో ప్రకటించిన 10 లక్షల 50 వేల పదహారు రూపాయల విరాళంలో కొంత నగదు రూ.6.50 లక్షలను ఆదివారం తన నివాసంలో కమిటీ సభ్యులకు ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం నిర్మాణం చేప డుతున్న కమిటీ సభ్యులను ఆయన ఘనంగా సన్మా నించారు. ప్రతి ఏటా ఆలయ కమిటీ పెద్దలు రాష్ట్ర స్థాయి ఎడ్ల పందేలు నిర్వహించడం, అందుకు తమ వంతు సహా య సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది నిర్వహించే ఎడ్ల పందేలకు కూడా తమ వంతు సహ కారం ఉంటుందని అన్నారు.

సర్వీస్ రూల్స్‌ను సరిగా రూపొందించాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే ఏకీ కృత సర్వీస్ రూల్స్‌ను సమగ్రంగా, వివాదాలకు తావు లేకుండా రూపొందించాలని రాష్ట్ర కార్యదర్శి పి .శ్రీనివాస రావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఎస్‌టియు కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, ఉపా ధ్యాయుల సీనియారిటి లిస్ట్‌ను సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 అను గుణంగా మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో తయారు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్య దర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సాయం కోసం వ్యవసాయ కూలీ వినతి

ప్రజాశక్తి - వినుకొండ



పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన నిరుపేద ఒంటరి మహిళ సయ్యద్ ఆషాబి కు ఒక కుమా రుడు, మాన సిక విక లాంగులైన తన ఇద్దరు కుమార్తెలతో నివ సిస్తోంది. ఇల్లు గడవడం భారంగా మారడంతో దినసరి కూలీగా వ్యవసాయ పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుడ్ షెఫర్డ్ స్కూల్ వద్ద కూలీలతో వెళుతున్న ఆటోను మరో ఆటో పక్కగా దూసుకుని వెళ్లడంతో ఆషా బి చేతికి తీవ్రమైన గాయమైంది. ఆమెను వెంటనే తోటి కూలీలు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గాయం కారణంగా మునుపటిలా చేతిని కదిలించే అవకాశం లేదని వైద్యులు తేల్చి చెప్పారు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన ఆషాబి ఆసుపత్రిపాలు కావడంతో మానసిక వికలాంగులైన బిడ్డల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. తనను తన బిడ్డలను ఆదుకోవాల్సిందిగా దాతలను ఆమె వేడుకుంటోంది. సహాయం చేయాలనుకున్న దాతలు సయ్యద్ ఆషాబి , అకౌంట్ నెంబర్ :38950412900 , ఐఎఫ్‌ఎస్సి : sbin 0000780, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, వినుకొండకు డబ్బులు పంపాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.

నేటి నుండి పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నేటి నుండి 18 వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్త యినట్లు సత్తెనపల్లి డివిజన్ డిప్యూటీ డిఇఒ వి.వెంక టేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి డివిజన్‌లో మొత్తం 14 మం డలాల్లో 55 సెంటర్లలో 11,950 మంది అభ్యర్థులు పరీక్షలు రాయమన్నారని తెలిపారు. వీరిలో బాలురు 5,300 మంది కాగా, బాలికలు 6,650 మంది. రెగ్యు లర్‌గా 11,090, ప్రైవేటుగా 860 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలి పారు. సత్తెనపల్లి మండలంలో 12 సెం టర్లు బగబండ, ఫణిదం, సుగాలి కాలనీ స్కూలు, గర్ల్స్ హై స్కూల్, నందిగామ, కొమరపూడి, గ్రామాల్లో జడ్పిహెచ్ స్కూల్స్, రామకృష్ణాపురం ఎపిఎస్ డబ్ల్యూఆర్ కాగా, మిగతావి సరస్వతి శిశు మందిర్, ప్రగతి స్కూల్, రాఘవేంద్ర బాలకుటీర్, హోలీ ఫ్యామిలీ స్కూల్, భవిష్య స్కూల్, ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివ రించారు. సత్తెనపల్లి మండలంలోని 12 సెంటర్లలో 1863 అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నేటి నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖ అధికారి కె.లక్ష్మి తెలి పారు. హాల్‌టికెట్లు మంజూరు చేశామని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో సంప్ర దిం చాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్ట ణంలో 12 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 2,219 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని అన్నారు. విద్యా ర్థులు మానసిక ఆందోనకు గురి కాకుండా పరీ క్షలు రాయలని వారికి సూచించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జి.సుజాత మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేం ద్రం దగ్గర 144 వ సెక్షన్ అమలులో ఉం టుందని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు పరీక్ష ఉంటా యని తెలిపారు. ఈ సమయంలో పరీక్షా కేం ద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇతర పుస్తకాల షాపులు మూసివేయాలని ఆదేశించారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఈపూరు, ఆరేపల్లి ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు ఎంఈఓ కె బాబురెడ్డి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో 350 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర వుతారన్నారు. ఒక్కో పరీక్షా కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్, డిపార్ట్మెంటల్ అధికారి పర్య వేక్షణలో పరీక్షల నిర్వహణ ఉంటుం దన్నారు. ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యా ర్థులకు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం పది పరీక్షల విద్యార్థుల కోసం ఉచితంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిందని చెప్పారు.



ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండలంలో సోమవారం 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగ నున్న 10వ తరగతి పరీక్షలకు 2 పరీక్షా కేం ద్రాలను ఏర్పాటు చేశారని ఎస్సై పి.కోటే శ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని బాలికల గురుకుల పాఠశాల, శ్రీ రామకష్ణ హిందూ హైస్కూల్లో పరీక్షలు జరుగు తాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షలు ముగిసేవరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

సోమవారం నుంచి జరిగే పదవ తర గతి పరీక్ష రాసే విద్యార్థులకు మూడు పరీ క్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పెద కూరపాడు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు అన్నారు. పెదకూర పాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 240 మంది విద్యార్థులు, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో 150 మంది విద్యార్థులు, పెదకూరపాడు మండ లంలోని తాళ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 289 మంది విద్యార్థులు పరీ క్షలకు హాజరవుతారన్నారు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సోమవారం నుండి జరగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఎంఇఓ కె.పి. బాబురెడ్డి ఆదివారం తెలిపారు. మండలం లో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రొంపిచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరి గిందని అన్నారు. మొత్తం 501 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.


మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉం దని మంత్రి అంబటి రాంబాబు అన్నారు . ఆదివారం ఆయ న స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మూడో విడత ఆసర పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాటా ్లడారు . సభకు మున్సిపల్ నాయకులు సాం బశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ మూడో విడతగా 720 సంఘాలకు రూ.5 కోట్లు 68 లక్షల 43 వేలు అందజేశమన్నారు . . తమ ప్రభుత్వ హయాంలో ఎటువంటి అవినీతి, అక్రమాలను తావివ్వకుండా పారదర్శకంగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీత హాసంతి, వైస్ చైర్మన్‌లు షేక్ నాగుల్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కమిషనర్ కె.షమ్మి , మెప్మా టిఎంసి శివనాగేశ్వరి పాల్గొన్నారు .

ప్రజాశక్తి - బెల్లంకొండ


స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు,ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. మండలానికి సంబంధించి 236 గ్రూపులకు రూ.3.08 కోట్ల చెక్కులను లబ్ధి దారులకు ఎంపి, ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన రాక్షస పాలన చంద్రబాబుది అని విమర్శించారు. ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వమేనని అన్నారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు.



సత్తెనపల్లిలో డ్వాక్రా సంఘాల కు చెక్కును అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు



రొంపిచర్లలో చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ఎన్.శంకరరావు



రొంపిచర్లలో చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 1100 డ్వాక్రా గ్రూపులకు రూ.9 కోట్లకు పైగా ఆసరా చెక్కులను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో ఎవరి ప్రమే యం లేకుండా అర్హులకు నేరుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డ్వాక్రా మహిళలు వేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ముగ్గు ఆకట్టుకుంది.కార్యక్రమంలో జడ్పిటిసి పి.ఓబుల్ రెడ్డి, ఎంపిపి జి.బాలనాగమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ పి.రవీంద్ర బాబు, ఎండిఇ కె.మ్యాథ్యూ బాబు, సర్పంచ్ టి.జయమ్మ పాల్గొన్నారు.

ఇంద్ర ఏసీ బస్సుల్లో రాయితీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇంద్ర ఏసి బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ ఛార్జీల్లో 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెనాలి డిపో మేనేజర్ ఎ రాజశేఖర్ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. తెనాలి నుంచి హైదరాబాదు, విశాఖపట్నం రూట్లలో వెళ్లే ఇంద్ర బస్సుల్లో మాత్రమే ఈ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 3 నుంచి 13వ తేదీలలో అప్ అండ్ డౌన్ సర్వీసుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.



వృద్ధులకు రాగిజావ పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి: లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ఆదివారం పద్మజ్యోతి సేవా సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జి.వెంకట పూర్ణచంద్రరావు, న్యాయవాది పి.నరసింహారావు, వై.నరసింహారావు, కే. శ్రీనివాసరావు, జి. మురహరిరావు, పి.సూర్యప్రసాద్, జే. మనోహర్‌లు పాల్గొన్నారు.



దేవస్థానాన్ని సందర్శించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - మంగళగిరి:మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంను ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు సందర్శించారు. ఆలయ ఈఓ ఏ. రామకోటిరెడ్డి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



భారతి నగర్ సొసైటీ ప్రెసిడెంట్ యతిరాజులు మృతి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : మండలంలోని ఉప్పరపాలెం భారతి నగర్ సొసైటీ ప్రెసిడెంట్ తాడిశెట్టి యతిరాజులు (52) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదివారం పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న యతిరాజులు స్వగృహానికి వెళ్లి యతిరాజులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండమని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వర్లు, బి.రంగారావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారికి బడ్డీ కొట్టు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లిరూరల్:ఎంటిఎంసీ పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన ప్రాతూరు ఆదెమ్మ అనే చిరు వ్యాపారికి, ఆదివారం టిడిపి నాయకులు బడ్డీ కొట్టును అందజేశారు. తమ జీవనోపాధి కోసం బడ్డీ కొట్టును అందజేసిన టిడిపి నాయకులకు ఆదెమ్మ ధన్యవాదాలు తెలిపింది. బడ్డీ కొట్టు అందజేసిన వారిలో టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

నేటి నుండి 'పది' పరీక్షలు

పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

ప్రజాశక్తి-తెనాలి:పదోతరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా తెనాలి పట్టణంలో పరీక్షా ఏర్పాట్లను అధికారులు సర్వం సిద్ధం చేశారు. రూరల్ పరిధిలో పరీక్షలకు హాజరౌతున్న 3311 మంది విద్యార్థులకు మొత్తం 16 పరీక్ష కేంద్రాలను అధికారులు కేటాయించారు. తెనాలి రూరల్ పరిధిలో కొలకలూరు, పెదరావూరు, సంగం జాగర్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అలాగే అంగలకుదురులోని విఎస్ఆర్‌జెడిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలుగా ఉన్నాయి. పట్టణంలోని మరి కొన్ని సెంటర్లను ఏర్పాటు చేశారు. **మంగళగిరి:** పది పరీక్షలకు మంగళగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గల హై స్కూల్స్‌ని కలుపుకొని మొత్తం 11 సెంటర్లో, 2,337 విద్యార్థులు హాజరవుతున్నట్లుగా ఎంఈఓ జి సత్యనారాయణ ఆదివారం తెలిపారు. సెంటర్ల వద్ద విద్యార్థులకు మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఈ మేరకు కొన్ని సెంటర్లను పరిశీలించామని తెలిపారు. **మేడికొండూరు:** మొత్తం మండలంలో పదో తరగతి విద్యార్థులు 888 మంది ఉన్నారు. పేరేచర్లలోని యాపిల్ హై స్కూల్, మేడికొండూరు జిల్లా పరిషత్ హై స్కూల్, సిరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్, పేరేచర్ల కింగు సీతారామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లోని అన్ని రూములలో సిసి కెమెరాలు


మంగళగిరిలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీరు, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్లను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉంచింది. పోలీసు బందోబస్తు నడుమ క్వశ్చన్ పేపర్ నిర్ణీతమైన సమయానికి తీసుకువచ్చి విద్యార్థులకు అందించేందుకు అధికారులు సమీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను అత్యంత పటిష్టంగా తనిఖీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. **ప్రత్తిపాడు**:నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలకు నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరీక్ష కేంద్రాల వద్ద పోలిస్ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ డి. రవింద్ర తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 8.30నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు ఉంటుందని తెలిపారు. మండలంలో పత్తిపాడులోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల, బివిఆర్ జడ్పీ హై స్కూల్ చిన్న కొండ్రుపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో జరుగుతాయని తెలిపారు. అ ప్రాంతాలలో 144 సిఆర్‌పిసి ఆర్డర్స్ నేటి నుండి పరీక్షలు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అని ఎస్ఐ డి.రవీంద్ర బాబు తెలిపారు.

విద్యార్థులకు పెన్నులు అందజేత

ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్

పదవ తరగతిలో మంచి మార్కులు సాధించుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని సాయి మందిర్ నిర్వాహకులు అరవపల్లి కృష్ణ, ముద్దన రాఘవయ్య, అరవపల్లి రామ సుబ్బారావులు అన్నారు. ఆదివారం స్థానిక సాయి మందిర్లో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు రాసే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా పెన్నులు పంపిణీ చేశారు.


పెన్నులు అందజేస్తున్న సాయి మందిర్ నిర్వాహకులు

కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు తడవర్తి సురేష్ బాబు, పోపూరి లక్ష్మీనారాయణ, నాగేశ్వరమ్మ. సుబ్రహ్మణ్యం, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..


మదర్సాకు శఃకుస్థాపన చేస్తున్న షేక్.నాజర్

మదర్సాకు శంకుస్థాపన

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

మండలంలోని ఇటుకంపాడులో నూతనంగా నిర్మించబోతున్న మదర్సాకు పొన్నూరు వైసిపి సీనియర్ నాయకులు షేక్ నాజర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసీపీ రాజధాని డెవలపర్స్ షేక్ ఖయ్యూమ్ , వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొల్లా కరీమ్ , సయ్యద్ అల్లాబక్షి పాల్గొన్నారు.

50 ఏళ్ల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

పెదవడ్లపూడి వై గార్డెన్‌లో ఆదివారం రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ 1972-73 సంవత్సరం పది పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది.ఈ సమ్మేళనంలో 130 మంది విద్యార్థులకు 65 మంది హాజరవగా 23 మంది మరణించారు. 50 ఏళ్ల క్రితం నాటి తమ గురువులు కూడా లేకపోవడంతో వారికి గుర్తుగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తమతో చదువుకొని తనువు చాలించిన 23 మంది స్నేహితులకు కూడా రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం సమ్మేళనంలో హాజరైన నాటి విద్యార్థులు నేడు


1972-73 సవంత్సరం పది విద్యార్థులు

వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గత జ్ఞాపకాలను, ప్రస్తుత తమ జీవన స్థితిగతులను తోటి వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అన్నే చంద్రశేఖర్, ఆడిటర్ రామారావు, బోర్రా సుబ్బారావు, ఆనంద ప్రసాద్ రెడ్డి, యేళ్ల రాఘవయ్య, యశోద, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దాడికి గురైన కౌన్సిలర్‌కు మాజీ మంత్రుల పరామర్శ

ప్రజాశక్తి -తెనాలి:వైసిపి అరాచకాలకు ప్రజలు గుణపాఠం చెప్పేరోజు త్వరలోనే ఉందని మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ అన్నారు. గతనెల 31న తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్ చేతిలో దాడికి గురైన దేశు యుగంధర్‌ను పరామర్శించేందుకు ఆదివారం ఆయన తెనాలి వచ్చారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబులు యుగంధర్‌ను దాడి పరిణామాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కౌన్సిలర్‌పై విచక్షణా రహితంగా వైసిపి కౌన్సిలర్లు దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి గురైన వారిపైనే కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసు కోకుంటే ఆందోళన చేపడతామన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


యుగంధర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు కన్నా, నక్కా ఆలపాటి

మాట్లాడుతూ అక్రమాలను ప్రశ్నించిన కౌన్సిలర్‌పై దాడికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. మాజీ మంత్రి ఆలపాటి మాట్లాడుతూ కౌన్సిల్‌లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు.మాజీ మంత్రులతో పాటు మాజీ చైర్‌పర్సన్ పెడేల వెంకట్రావ్, హమ్మద్ ఖుద్దూస్, టి.హరిప్రసాద్,సుబ్బారావు తదితరులున్నారు.



పౌష్టికాహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ఎంటిఎంసి పరిధిలోనీ మెల్లంపూడిలో సచివాలయం వద్ద ఆదివారం గర్భిణులకు న్యూట్రిషన్ ఫుడ్, సప్లిమెంట్స్‌ను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ వికాస్ ప్రాజెక్టు ఏరియా చైర్మన్ కొల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి వారు చేస్తున్న సేవలను అభినందించారు.గర్భిణులు ఆరోగ్యంగా పౌష్టికాహారం తీసుకోవాలని ఉద్దేశంతో న్యూట్రిషన్ ఫుడ్, ప్రోటీన్ ఫుడ్ రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి సౌజన్యంతో అందించామని క్లబ్ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, కోశాధికారి శెట్టి రామకృష్ణ, సభ్యులు ఓబులారెడ్డి, సుకుమార్ రెడ్డి, శెట్టి కేశవరావు, ఆర్‌సిసి మెంబర్స్ ఆళ్ల వెంకటప్ప రెడ్డి, పున్నారెడ్డి, టి.పుష్ప రాణి, షేక్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


టిడిపి నాయకులను సన్మానిస్తున్న సంఘస్తులు

చర్చికి ఏసీలు బహూకరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్:ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరంలో గాస్పల్ మినిస్ట్రీస్ చర్చికి 6 ఏసీలను ఆదివారం టిడిపి నాయకులు చర్చి పాస్టర్ ఖమ్మంపాటి ఐజాక్ పాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి మండల కో-ఆర్డినేటర్ కాట్రగడ్డ మధుసూదన్‌రావు మాట్లాడుతూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో గాస్పల్ మినిస్ట్రీస్ చర్చికి ఏసీలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా గాస్పల్ మినిస్ట్రీస్ చర్చి నిర్వాహకులు, సంఘస్తులు కలసి టిడిపి నాయకులను శాలువాలను కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు ఎ.సుబ్బారావు, గ్రామ అధ్యక్షులు ఈ. బాబు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బి.కృష్ణ వందన, నాయకులు షేక్ నాగూర్ వలీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మంగళగిరిలో జిల్లా మహాసభ

ప్రజాశక్తి-మంగళగిరి:ఈనెల 12వ తేదీన మంగళగిరిలో జరిగే జిల్లా ఏఐటీయూసీ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మంగళగిరి ఏఐటీయూసీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఏఐటీయూసీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఏ.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మహాసభలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అన్ని పాల్గొని జయప్రదం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ, కే. కాసియా, జే.జాన్ బాబు, జి. దుర్గారావు, బి. మోహన్‌రావులు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి విడుదల చేయాలి

- డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న
- డిఇఒ కార్యాలయం వద్ద నేడు ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్‌సి విడుదల చేసి, రాష్ట్రంలో ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిఇఒ కార్యాలయాల వద్ద నిరసన కారక్రమాలు నిర్వహిస్తున్నట్లు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్‌ఐ) రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. ఆదివారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమాశంలో రామన్న మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా డిఎస్‌సి ఇస్తామని వైసిపి గతంలో ప్రకటించిందని, అయితే అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగేళ్లు కావస్తున్నా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని అన్నారు. ఉద్యోగాల కోసం యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటోందని విమర్శించారు. రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 711 మాత్రమే ఉంటాయని విద్యాశాఖ మంత్రే ప్రకటించటం చూస్తే ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థంమవుతోందనానరు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేశామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా ఉపాధ్యాయులు లేకపోతే అవి అలంకార ప్రాయమేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డీఎస్సీ సాధనకు నేడు అన్ని జిల్లా కేంద్రాలలోని డిఇఒ ఆఫీసుల వద్ద జరిగే నిరసనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డివైఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, నాయకులు పి.భార్గవ, జి.గణేష్, ఎం.కిరణ్, జె.రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థీ.. విజయీభవ!

- నేటి నుంచి టెన్త్ పరీక్షలు
- హాజరుకానున్న 27,714 మంది



ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం అవుతున్నాయి. ఈనెల 18వ తేదీ వరకూ పరీక్షలు కొనసాగుతాయి. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ పరీక్ష ఉంటుంది. గుంటూరు జిల్లాలో రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు కలిపి 27,714 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. వీరి కోసం 138 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఉదయం నిర్దేశించిన సమయం 9.30 తర్వాత అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. హాల్‌టిక్కెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు 5 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 12 సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. ఆదివారం హిందూ కాలేజి హైస్కూల్లోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ సందర్శించారు. పరీక్షల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రం చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఎండల తీవ్రత దష్ట్యా విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లన్నీ లోటు లేకుండా చేయాలన్నారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులు అందరూ ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసి, మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఆకాంక్షించారు. డిఇఒ వెంట ఉర్దూ డిఐ ఎస్‌కె ఎమ్‌డి ఖాసిం ఉన్నారు.

మేయర్ ఆల్‌ది బెస్ట్

విద్యార్థులకు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. ఆదివారం స్థానిక జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, కావటి శంకరరావు మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులను కలిసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమతా, వేములపల్లి జ్యోతి పద్మజ, నిమ్మల వెంకట రమణ, గేదెల నాగ రంగమణి రమేష్, నాయకులు షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు

- కనీస వేతనం, వారంలో ఒక సెలవు తప్పనిసరి
- ఈ-శ్రమ పోర్టల్‌లో 17.97 లక్షల మంది నమోదు
- ప్రజాశక్తితో కార్మికశాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌కుమార్

ఇంటర్వ్యూ



కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్టు కార్మికశాఖ జాయింట్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌కుమార్ చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్ చేస్తున్నామని, కార్మికుల బీమా సదుపాయానికి సంబంధించి వైఎస్సార్ ఉచిత బీమా పథకం ద్వారా తగిన పరిహారం అందుతుందని అన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో కార్మికుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

భవన కార్మికులకు వర్తింపజేస్తున్న సంక్షేమ పథకాలు?

భవన నిర్మాణంలో పాల్గొనే 60 రకాల పనులకు సంబంధించిన కార్మికులు ఎవరైనా తమ పేర్లను స్థానికంగా ఉన్న సహాయ కార్మికశాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి. భవన నిర్మాణ కార్మికులు వైఎస్సార్ బీమా, కళ్యాణమస్తు, షాదీ ముబారక్ తదితర పథకాలను పొందాలంటే తప్పని సరిగా నమోదు చేసుకోవాలి. తొలుత రిజిస్ట్రేషన్‌కు రూ.110 చెల్లించాలి. ఐదేళ్ల తరువాత రెన్యువల్‌కు రూ.60 చెల్లించాల్సి ఉంది. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదంలో మృతి చెందినా, వైకల్యానికి గురైనా రూ.5 లక్షలు, సాధారణంగా మృతి చెందితే రూ.2 లక్షలు పరిహారం వస్తుంది.

వైఎస్సార్ ఉచిత బీమా పథకం ఎవరికి వర్తిస్తుంది?

అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న వారు ఎవరైనా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చు. నమోదైన వారు కుటుంబ పోషణలో ప్రధానమైన వారైతే వారు ప్రమాదంలో చనిపోతే రూ.2 లక్షలు, సాధారణంగా మృతి చెందితే రూ.లక్ష పరిహారం అందుతుంది. సచివాలయాల్లో ఎవరైనా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

అసంఘటిత రంగ కార్మికులుగా ఎంత మంది ఉన్నారు?

కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు ఈ-శ్రమ పోర్టల్‌ను ప్రారంభించింది. గుంటూరు జోనల్ పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాల్లో 17.97 లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. రూ.15 వేలు ఆదాయంలోపు కలిగిన వారు ఎవరైనా నమోదు చేసుకోవచ్చు. ఇఎస్‌ఐ, పిఎఫ్ వర్తించని ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవచ్చు. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారు ఎప్పుడైనా ప్రమాదంలో మృతి చెందితే రూ.2 లక్షలు సాయం అందుతుంది. అసంఘటిత రంగ కార్మికులుగా ఉన్న వారిలో ఏయే రంగాల్లో వారు ఎక్కువగా ఉన్నారు? వీరికి ఏ విధంగా సాయం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఈ-శ్రమ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం శిక్షణ, సాయం ఎలా ఇవ్వాలనే అంశంపై ఇంకా నిర్ణయించాల్సి ఉంది.

వ్యాపార సంస్థలకు సెలవులు ఉన్నాయా?

ప్రపంచంలో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో సులభతర వాణిజ్య విభాగం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో భాగంగా ఆదివారమూ దుకాణాలు, వ్యాపార సంస్థలు పనిచేసేలా ప్రభుత్వం అనుమతించింది. పెద్ద మాల్స్ ఆదివారం పని చేస్తున్నందున ఇతర వ్యాపారుల విజ్ఞప్తి మేరకు ప్రభ్వుతం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే దుకాణాలు, సంస్థల్లో పనిచేసే వారికి తప్పని సరిగా వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలి. 9 పండగల సెలవులు ఇవ్వాలి.

కనీస వేతనాలు అమలు జరుగుతున్నాయా?

ప్రతి సంస్థ నిర్దేశించిన పనికి కనీస వేతనాలు ఇవ్వాల్సిందే. ప్రతి ఆరు నెలలకు వేతనం పెంచాలి. ప్రస్తుతం దిగువ స్థాయి ఉద్యోగికి (హెల్పర్) కనీస వేతనం రూ.9,500గా ప్రభుత్వం నిర్ణయించింది. కనీస వేతనాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

మంత్రి చెప్పిన ఆ తీపి కబురు ఏది..?

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి : ఎపిజిఇఎ

ప్రజాశక్తి-గుంటూరు

రెగ్యులర్ కాకుండానే రోజుకొకరు చొప్పున కాంట్రాక్టు ఉద్యోగులు చనిపోతున్నారని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. స్థానిక ఎపిజిఇఎ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అయినా నేటికీ నెరవేరక పోవడం బాధాకరమన్నారు. రెగ్యులరైజేషన్‌పై ప్రభుత్వం స్పష్టతివ్వలేదని, మరోవైపు కాంట్రాక్టు ఉద్యోగులు 200 రోజులకుపైగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు కుటుంబ అవసరాలకు తగిన సంపాదన లేక, మానసిక ఆవేదనతో, ఆందోళనతో మరణిస్తున్నారన్నారు. 2022 డిసెంబర్‌లోగా తీపి కబురు ఇస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించి 6 నెలలు పూర్తయినా ఆ వైపు అధికారిక చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా గళం విప్పకపోతే తమకిక న్యాయం జరగదనే భావనతో మరో ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల ఫైల్ ఆరు నెలలుగా సిఎం వద్ద పెండింగ్‌లో ఉందని, ఇకనైనా ఆమోదం తెలపాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మహేష్‌బాబు, హుస్సేన్‌ఖాన్, సంయుక్త కార్యదర్శి, శ్రీనివాస్, హరికష్ణ, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్ల వెంట విచ్చలవిడిగా స్థల ఆక్రమణలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పల్నాడు జిల్లాగా ఏర్పడం, జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామాల్లో భూ ఆక్రమణలు పెరుగుతున్నాయి. రహదారి వెంట స్థలాలను కొందరు ఆక్రమించుకుంటున్నారు. ఈ స్థలాల్లో కొంతమంది షాపులు ఏర్పాటు చేసుకుంటుండగా మరికొందరు ఆ స్థలాలనే ఇతరులకు షాపుల కోసం అద్దెకిస్తున్నారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలో ఇటీవల ఇవి ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. ఆర్ అండ్ బి రోడ్డు వెంట స్థలంలో తొలుత వ్యర్థాలను వేయడం ఆ తర్వాత వాటిని ఆక్రమించడం రివాజైంది. దీనివల్ల ఆ పక్కనే పట్టా భూముల్లో నివాసం ఉండేవారికి రాకపోకలకు దారి



ఉండడం లేదు. పైగా ఆక్రమణలను ప్రశ్నిస్తున్న స్థానికులపైనా వీరు దౌర్జన్యాలకు దిగుతున్నారు. మరోవైపు నరసరావుపేట జిల్లా కేంద్రమైన తర్వాత ఈ మార్గంలో రాకపోకలు పెరిగాయి. రోడ్డు వెంట స్థలాల ఆక్రమణలతో వాహన రాకపోకలకూ ఇబ్బందిగా ఉంటోంది. వీన్నింటిపై అధికారులకు ఇప్పటికే ఫిర్యాదులు వెళ్లినట్లు తెలిసింది.